RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 380 | 20 బుధవారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## దేశం భయంకరమైన

# ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

### మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్

- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య
- అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటారని విమర్శ



దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన చురువా హనుమాన్ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ప్రజలను బయటకు వెళ్లొద్దని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనేమో ప్రపంచమంతా చుట్టేస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు.ముందుముందు దేశంపై ఒక పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడబోతోందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. "రాబోయే ఆర్థిక సంక్షోభం అదానీ, అంబానీ, మోదీని ఏమీ చేయలేదు. వాళ్లంతా తమ ప్యాలెస్‌లలో భద్రంగా ఉంటారు. కానీ దేశ యువత, సామాన్య ప్రజలు దీనివల్ల తీవ్రంగా దెబ్బతింటారు. ఇంతకుముందెన్నడూ చూడని భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం చూడబోతోంది. కష్టకాలం ముందుంది. మోదీ ఆర్థిక విధానాలే ఇందుకు కారణం" అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ ఐదు దేశాల దౌత్య పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఇటలీ చేరుకోనున్నారు. అంతకుముందే ఆయన యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే దేశాల పర్యటనలను పూర్తి చేసుకున్నారు. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశం రానున్న రోజుల్లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోనుందని మోదీ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచించారు. బంగారం కొనొద్దని, ప్రజా రవాణాను వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ తాజాగా ఆయన్ను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు.

## కాళేశ్వరం అంత్య పుష్కరాలకు 3,360 బస్సులు..

## ఛార్జీలు పెంచుతున్నట్లు ఆర్టీసీ వెల్లడి



కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3,360 బస్సులతో 5,772 ప్రత్యేక ట్రిప్పులను నడపనున్నారు. ఈ మేరకు వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 1 వరకు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమక్షేత్రమైన కాళేశ్వరంలో పుష్కరాలు జరుగుతున్నాయని, ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు.
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక రవాణా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5,772 ట్రిప్పులు నడిపేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. రీజియన్‌లోని హన్మకొండ, వరంగల్ 1, వరంగల్ 2, పరకాల, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, తొర్రూరు, మహబూబాబాద్ డిపోల నుంచి కాళేశ్వరానికి 59 ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. హన్మకొండ బస్టాండ్ నుంచి మరిన్ని ప్రత్యేక బస్సులు ఉంటాయని తెలిపారు.
ఈ ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల నుంచి నడిచే ఆర్టీసీ ప్రత్యేక బస్సులకు 50 శాతం అదనంగా వసూలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి ప్రయాణికులకు యథావిధిగా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని అన్నారు.

## బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

### : కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు.
బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

## రేవంత్ రెడ్డి

# బీజేపీలో చేరొచ్చు

### : ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరే అవకాశం ఉందేమోనని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రధాని మోదీ 'రేవంత్ గారూ.. నాతో కలవండి' అని చేసిన వ్యాఖ్యల వెనుక ఆంతర్యం ఇదే కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారిలాగే రేవంత్ కూడా పార్టీ మారొచ్చని ఆయన ఆసక్తికర విశ్లేషణ చేశారు. సోమవారం నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద్ మాట్లాడారు. "ప్రధాని మోదీ, రేవంత్‌ల మధ్య ఏదైనా సంబంధం ఉందేమో నాకు తెలియదు. నేను బీజేపీలో ఒక సామాన్య కార్యకర్తను మాత్రమే" అని ఆయన అన్నారు. టీడీపీ నుంచి వచ్చిన రేవంత్‌కు సీఎం పదవి ఇచ్చి, కాంగ్రెస్ అధిష్ఠానం సొంత పార్టీ సీనియర్లను మోసం చేసిందని అరవింద్ ఆరోపించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు లాంటి వారికి సీఎం పదవి ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రేవంత్ ఎప్పుడు ఎటువైపు వెళ్తారో తెలియని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇప్పటికైనా ఆలోచన చేయాలని ఆయన సూచించారు. 2039 వరకు రాహుల్ గాంధీ ప్రధాని కాలేరని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అరవింద్ ప్రస్తావించారు. దీన్ని బట్టి చూస్తే, మరో పదేళ్ల పాటు నరేంద్ర మోదీయే ప్రధానిగా ఉంటారని రేవంత్ చెప్పకనే చెప్పారని విశ్లేషించారు.

## కనీసం గోనె సంచులు కూడా సమకూర్చలేకపోతున్నారు

### : గండ్ర వెంకటరమణారెడ్డి

- మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ ధ్వజం
- అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారన్న గండ్ర
- రేవంత్ నకిలీ రైతు బిడ్డ అని ఎద్దేవా



2

## నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించడంపై ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష

- పరీక్షను ఆటంకాలు లేకుండా నిర్వహించాలని ఆదేశాలు
- పరీక్ష నిర్వహణలో సమగ్రత, పారదర్శకత అవసరమన్న కేంద్రమంత్రి
- పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తత, భద్రతపై రాజీపడొద్దన్న కేంద్రమంత్రి


2

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
20 బుధవారం మే 2026

# మార్నింగ్ వాక్ చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే ఫోన్ లాక్కెళ్లారు!



ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో సీనియర్ బీజేపీ నేత, మాజీ అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్యే ధరమ్‌లాల్ కౌశిక్‌కు చేదు అనుభవం ఎదురైంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనలో ఉన్న సమయంలోనే, ఆయన వాకింగ్ చేస్తుండగా బైక్‌పై వచ్చిన దుండగులు మొబైల్ ఫోన్‌ను లాక్కెళ్లారు. అయితే, పోలీసులు కేవలం 8 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీడబ్ల్యూడీ వంతెన సమీపంలో కౌశిక్ వాకింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో బైక్‌పై వేగంగా వచ్చిన ఆగంతకులు ఆయన చేతిలోని ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. క్రైమ్ బ్రాంచ్, స్థానిక పోలీసులు సంయుక్త బృందాలుగా ఏర్పడి వందలాది సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఈ క్రమంలో 8 గంటల వ్యవధిలోనే బలోదాబజార్ జిల్లాకు చెందిన 19 ఏళ్ల యువకుడిని అరెస్ట్ చేశారు. నిందితుడు బైక్ ట్యాక్సీ రైడర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. అతని నుంచి, అపహరించిన ఫోన్‌తో పాటు, నేరానికి ఉపయోగించిన బైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపింది. బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. రాజధానిలో దోపిడీలు, హత్యలు పెరిగిపోయాయని, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని కాంగ్రెస్ నేత సుశీల్ ఆనంద్ శుక్లా ఆరోపించారు. పోలీసులు నేరాలను అరికట్టకుండా, కేవలం ట్రాఫిక్ నియంత్రణకే పరిమితమయ్యారని విమర్శించారు.

## కనీసం గోనె సంచులు కూడా సమకూర్చలేకపోతున్నారు

### : గండ్ర వెంకటరమణారెడ్డి



తెలంగాణలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ముందస్తు ప్రణాళికా లోపం వల్లే అన్నదాతలు రోడ్లపై అల్లాడుతున్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. కనీసం గోనె సంచులు సమకూర్చడంలో కూడా రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి 75 సార్లు ఢిల్లీ వెళ్లడానికి సమయం ఉంది కానీ, రైతుల కష్టాలు పట్టించుకోవడానికి తీరిక లేదని... రేవంత్ 'నకిలీ రైతు బిడ్డ' అని గండ్ర ఎద్దేవా చేశారు. క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని, గతంలో కేసీఆర్ కరోనా సమయంలోనూ ప్రతి గింజా కొన్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోళ్లు వేగవంతం చేయకపోతే బీఆర్ఎస్ తరపున పోరాటాలు ఉధృతం చేస్తామని గండ్ర హెచ్చరించారు.

## మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది

### : మంచు మనోజ్ ప్రకటన



టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన భార్య భూమా మౌనిక రెడ్డి రాజకీయ ప్రవేశంపై కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తుందని వెల్లడించారు. తాము ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యామని తెలిపారు రేపు (మే 20న) తన పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన మీడియాతో సమావేశమయ్యారు. ఇటీవలే తాను ప్రారంభించిన 'ఐఖ్య' (AIKYA... Dhairya Sena Samithi) సంస్థపై వస్తున్న సందేహాలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. 'ఐక్య' అనేది రాజకీయ సంస్థ కాదని, ప్రజల గొంతుకగా ఉండేందుకు దాన్ని ప్రారంభించానని మనోజ్ తెలిపారు. ఈ సంస్థకు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'ఐక్య' కార్యకలాపాల కోసం తన సొంత నిధులనే వెచ్చిస్తానని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే, తన తండ్రి మోహన్ బాబుతో ఉన్న గొడవలు సద్దుమణిగాయా అని మీడియా ప్రశ్నించగా... "ఆ ప్రశ్న ఎవరిని అడగాలో మీకు తెలుసు. కానీ మైక్‌తో వెళ్లకండి, వెళ్లినా హెల్మెట్ పెట్టుకోండి" అంటూ మనోజ్ సరదాగా వ్యాఖ్యానించారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం కొత్త హెల్త్ స్కీమ్




ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్–హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# ఇండియాలో మరోసారి పర్యటించనున్న పుతిన్.. వచ్చే సెప్టెంబర్‌లో రాక



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో ఇండియాలో మరోసారి పర్యటించనున్నారు. పుతిన్ గత ఏడాది డిసెంబర్‌లో ఇండియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆరు నెలల వ్యవధిలోనే మరోసారి పుతిన్ ఇండియా రానుండటం విశేషం. వచ్చే సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో పుతిన్ పాల్గొంటారు. ఈ ఏడాది జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఇండియా ఛైర్మన్‌గా వ్యవహరిస్తోంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు పుతిన్ హాజరవుతారని రష్యా ప్రతినిధి యూరీ ఉషకోవ్ వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. ఈ సదస్సుకు ఇరాన్ విదేశాంగ మంత్రితోపాటు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సెర్గీ లావ్రోవ్.. ప్రధాని మోదీతో కూడా సమావేశమయ్యారు. బ్రిక్స్ అంటే బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా దేశాల కలయిక అని అర్థం. మొదట ఇందులో సౌతాఫ్రికా లేదు. అప్పట్లో బ్రిక్ అని పిలిచేవారు. దక్షిణాఫ్రికా కూడాఈ కూటమిలో చేరడంతో ఆ దేశంలోని మొదటి అక్షరమైన ఎస్ కలిపి బ్రిక్స్ అని పిలవడం మొదలుపెట్టారు. అనంతరం బ్రిక్స్ ప్లస్ అనే కొత్త కూటమి కూడా ఏర్పడింది. ఇందులో బ్రిక్స్ దేశాలతోపాటు ఇరాన్, ఇథియోపియా, ఈజిప్ట్, యూఏఈ, ఇండోనేసియా కూడా చేరాయి. ఈ దేశాలన్నింటినీ కలిపి బ్రిక్స్ ప్లస్‌గా పిలుస్తున్నారు. సౌదీ అరేబియా, అర్జెంటీనా కూడా ఈ కూటమిలో చేరబోతున్నాయి. గత ఏడాది 17వ బ్రిక్స్ సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో జరిగింది. ఈ ఏడాది సదస్సుకు ఇండియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు ఆయా దేశాల అధినేతలు హాజరవుతారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇండియారష్యా మధ్య 23వ వార్షిక సదస్సు జరిగిన సంగతి తెలిసిందే. ఆ సదస్సుకు పుతిన్ హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీలను కలిశారు. ఇరు దేశాల మధ్య పలు అంశాలపై చర్చలు జరిపి, ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

# రష్యా చమురుపై ఆంక్షలు ఎత్తివేసిన అమెరికా.. ఆ దేశాలే కొనుగోలు చేయాలంటూ మెలిక




ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. చాలా దేశాల్లో చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చమురు వినియోగంపై అనేక ఆంక్షలు అమలవుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రపంచానికి కొంత ఊరట కలిగేలా అమెరికా నిర్ణయం తీసుకుంది. రష్యా నుంచి చమురు కొనుగోలుకు అనుమతించింది. రష్యా చమురు కొనుగోలుపై ఉన్న ఆంక్షల్ని అమెరికా ట్రెజరీ శాఖ తాత్కాలికంగా ఎత్తివేసింది. 30 రోజులపాటు రష్యా నుంచి చమురు కొనొచ్చని తెలిపింది. ఇరాన్ వార్ సందర్భంగా ఇటీవల రష్యా చమురు కొనుగోలుపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసిన సంగతి తెలిసిందే. అయితే, ఆ గడువు ముగియడంతో మళ్లీ రష్యా చమురుపై మళ్లీ నిషేధం విధించింది. ఇప్పుడు మళ్లీ ఆ నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. కానీ, ఇక్కడే ఒక మెలిక పెట్టింది. చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న దేశాలు, పేద దేశాలు, అత్యవసర పరిస్థితి ఎదుర్కొంటున్న దేశాలు మాత్రమే రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాలని సూచించింది. అలాగే, రష్యాతో చమురు కొనుగోలుకు కొత్తగా ఎలాంటి ఒప్పందాలు చేసుకోకూడదు. కొత్తగా దిగుమతి చేసుకోకూడదు. ఈ నిర్ణయం ఇప్పటికే రష్యా నుంచి బయల్దేరిన చమురు నౌకలకు మాత్రమే వర్తిస్తుందని అమెరికా తెలిపింది. అంటే ఇప్పటికే లోడ్ అయ్యి, మార్గమధ్యలో ఉన్న చమురును మాత్రమే కొనొచ్చని తెలిపింది. అమెరికా నిర్ణయం ఇండియాకు కూడా వర్తిస్తుంది. ఎందుకంటే ఇండియా ప్రస్తుతం చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. దేశంలో చమురు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి.

రాబోయే రోజుల్లో మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు.. అమెరికా ఆంక్షలతో సంబంధం లేకుండా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నామని గతంలోనే కేంద్రం ప్రకటించింది. దేశీయ అవసరాలకు అనుగుణం, ప్రస్తుత సంక్షోభాన్ని ఎదుర్కొనేలా చమురు కొంటున్నామని ప్రభుత్వం వెల్లడించింది. ఎక్కువ క్రూడాయిల్‌ను ఇండియా..

ప్రస్తుతం రష్యా నుంచే కొంటోంది. హార్ముజ్ జలసంధి నుంచి చమురు రవాణా దాదాపు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. రెండున్నర నెలల క్రితం బయల్దేరిన చమురు నౌకలే పూర్తిగా ఇండియాకు చేరుకోలేదు. హార్ముజ్ నుంచి నౌకల రవాణా కష్టంగా మారింది. దీంతో చమురుకు ఇండియా ఇబ్బంది పడుతోంది.

# మమతా బెనర్జీకి షాక్..

## ఉపఎన్నిక బరిలో చేతులెత్తేసిన సొంత పార్టీ నేత జహంగీర్



పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గ రీపోలింగ్‌కు కేవలం రెండు రోజుల ముందు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీకి అత్యంత సన్నిహితుడైన జహంగీర్ ఖాన్ మంగళవారం సంచలన ప్రకటన చేశారు. తాను ఈ ఉపఎన్నికలో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికల్లోనూ పోటీ చేయబోనని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ మేనల్లుడు ప్రాతినిధ్యం వహిస్తున్న డైమండ్ హార్బర్ లోక్‌సభ పరిధిలోకి వచ్చే ఈ ఫాల్తా నియోజకవర్గ ప్రచారంలో టీఎంసీ అగ్రనేతలు ఎవరూ పెద్దగా పాల్గొనకపోవడం అప్పట్లోనే పలు అనుమానాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో జహంగీర్ ఎందుకు తప్పుకొన్నారనేది ఆసక్తికరంగా మారింది. కారణాలను మాత్రం ఆయన అధికారికంగా వెల్లడించలేదు. బెంగాల్‌లోని 293 స్థానాల అసెంబ్లీ ఫలితాలు మే 4నే విడుదలయ్యాయి. అయితే ఫాల్తా నియోజకవర్గంలో మాత్రం పోలింగ్‌లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బటన్ ఉన్నచోట స్టికర్ వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ జరిపి రీపోలింగ్‌కు ఆదేశించింది. ఈ నేపథ్యంలో పోలింగ్‌కు రెండ్రోజుల ముందు టీఎంసీ అభ్యర్థి చేతులెత్తేయడం బెంగాల్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించడంపై ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతస్థాయి సమీక్ష



కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ త్వరలోనే తిరిగి నిర్వహించనున్న నీట్ (యూజీ) పరీక్షపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈ పరీక్షను ఎలాంటి ఆటంకాలు లేకుండా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో సమగ్రత, పారదర్శకత అవసరాన్ని గుర్తు చేశారు. గత పరీక్షలో గుర్తించిన లోపాలను పరిష్కరించాలని సూచించారు. మే 3న నీట్ పరీక్ష నిర్వహించగా, పేపర్ లీక్ కారణంగా ఆ పరీక్షను జూన్ 21న తిరిగి నిర్వహించాలని ఎన్టీయే ప్రకటించడం తెలిసిందే. ఈ క్రమంలో, నీట్ పరీక్షపై కలెక్టర్లు, ఎస్పీలతో సమన్వయ సమావేశాలు జరపాలని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తత, భద్రతపై రాజీపడవద్దని తెలిపారునీట్ పరీక్ష పత్రం లీక్ కావడంపై సీబీఐ విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న పలువురిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు నష్టపోకూడదనే పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు తమకు మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
20 బుధవారం మే 2026

# అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని

హైదరాబాద్ ఎస్టేట్ 19మే
మంచిర్యాల జిల్లా మందమర్రి, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సి&ఎండి) డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్ష సమావేశాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు మందమర్రి ఏరియా పరిధిలోని కాసిపేటబి02గని మొదటి, రెండవ, మూడవ షిఫ్ట్ ఉద్యోగులతో ప్రత్యేక మల్టీ డిపార్ట్‌మెంటల్ సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో అధికారులు హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశాలలో కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాల సాధనపై సుదీర్ఘంగా చర్చించారు. భూగర్భ (అండర్ గ్రౌండ్) మరియు ఓపెన్ కాస్ట్ గనులలో అత్యాధునిక యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు.





గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వర్తించడం మరియు పనితనాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలమని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ తమ భూగర్భ గనుల ( అండర్ గ్రౌండ్ మైన్స్ ) నుండి వెలికితీసే బొగ్గు నాణ్యతను మరింత మెరుగుపరచడానికి సమగ్ర నాణ్యతా నియంత్రణ చర్యలను చేపట్టి వినియోగదారులకు అత్యుత్తమ శ్రేణి బొగ్గును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. బొగ్గును వెలికితీసే క్రమంలో దానితో పాటు రాయి, మట్టి కలవకుండా గని లోపలే జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీ.ఎం జి.ఎల్. కాసిపేట 02 గని ఏ.ఐ.టీ.యూ.సీ (ఏఐటీయూసీ ) పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ (ఈ &ఎం ) బాలాజీ భగవతి జ, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ (ఏజీఎం - ఎఫ్&ఏ), సిహెచ్. అశోక్ (డీ.జీ.ఎం పర్సనల్), కె.కిరణ్ కుమార్ (డీ.జీ.ఎం - ఐఈడీ), రవి (ఐ.టీ డిప్యూటీ మేనేజర్), ప్రదీప్ (క్వాలిటీ ఇంచార్జ్), కాసిపేట -02 గని మేనేజర్ లక్ష్మీనారాయణ, సంక్షేమ అధికారి భార్గవ్, ఐ.ఈ.డీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్, మరియు కాసిపేట -02 గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నాట్య మయూరి అవార్డులు అందుకున్న చిన్నారి నాట్యమయురాలు

హైదరాబాద్ ఎస్టేట్ 19మే
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గద్దెరాగడి, శ్రీవిద్య కూచిపూడి నాట్యాలయం గురువుగారు శ్రీమతి కె రమాదేవి ఆధ్వర్యంలో 17 తేదీన వారి శిష్య బృందం హైదరాబాద్ రవీంద్రభారతిలో తమ కూచిపూడి నృత్యాలను ప్రదర్శించి, నాట్య మయూరి అవార్డులను అందుకున్నారు




నృత్య మాల నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు నృత్యాలను ప్రశంసించి గురువు కే రమాదేవి ని సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ నేడు చెరవానులకె అంకితమవుతున్న నేటి విద్యార్థులు కూచిపూడి నృత్యం నేర్చుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి మరియు శారీరక ఆరోగ్యం పెంపొంది, చదువు లోనే కాకుండా ఇతర అన్ని రంగాలలో ముందంజలో ఉంటూ సమాజానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దాబడతారని తెలిపారు.

## సిరిగిరిపురం గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ కృష్ణవేణి శీను



( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 19:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామంలో.. గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి లక్ష్యంగా.. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా గ్రామంలో దోమల బెడద ఎక్కువ కావడంతో.. అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాణి మహేష్ మరియు వార్డు సభ్యులు కాసుల ప్రేమలత, రవి, చిట్టే పర్వతాలు, ఆవ జంగమ్మ బీరప్ప బండ స్వప్న నరసింహ కాలేజీ సత్యనారాయణ చారి గండికోట ఈదయ్య గండికోట బాబు మరియు గ్రామ పెద్దలు యువకులు వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## శాంతిభద్రతల పరిరక్షణలో పీస్ కమిటీ సేవలు ప్రశంసనీయం

### చిక్కడపల్లి ఏసీపీ జి.రణవీర్ రెడ్డి





హైదరాబాద్, మే 19: శాంతి భద్రతల పరిరక్షణలో సెంట్రల్ పీస్ కమిటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని చిక్కడపల్లి ఏసీపీ జి.రణవీర్ రెడ్డి అన్నారు. ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బర్కత్ పుర ప్రాంతానికి చెందిన సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతినిధిబృందం మంగళవారం రణవీర్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. వచ్చే బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునే విధంగా పీస్ కమిటీ ప్రతినిధులు ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా ఉండాలని సూచించారు. చిక్కడపల్లి (కాచిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్లు) ఏసీపీ పరిధిలో బక్రీద్ పండుగ ఏర్పాట్లపై పీస్ కమిటీ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు ఎస్.నారాయణరెడ్డి, ఎన్. శరత్ శ్యామ్, సయ్యద్ ఫరీదుద్దీన్ యూనుస్, ఎం.చంద్రశేఖర్, అబ్దుల్ ఖదీర్, సయ్యద్ ఖలీద్ , యు.రమణారావు, సయ్యద్ అరఫాతుల్లా, మల్లం రమేష్, మహ్మద్ ఆలీ, శ్రీమతి శ్రీలత, మున్నా నాయక్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి పీహెచ్‌సీలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ..

### రోగులకు మెరుగైన సేవలపై దృష్టి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:-
రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణకుమారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, వార్డుల పరిశుభ్రత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను ఆమె సమగ్రంగా పరిశీలించారు. ఈ




సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, వాటి గడువు తేదీలను తనిఖీ చేయడంతో పాటు బెడ్ల పరిస్థితి, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతపై వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణీలకు సమయానుకూలంగా వైద్య సేవలు అందుతున్నాయా అనే అంశంపై వైద్యాధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా క్లీనిక్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, బాలికలకు సరైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు త్రాగునీరు, కూర్చునే వసతి వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని, వైద్యులు మరియు సిబ్బంది సేవాభావంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ఈ తనిఖీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రో ధరల పెంపుతో ప్రజలపై అదనపు భారం వెంటనే తగ్గించాలి

### రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:-
రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి పెట్రోల్, డీజిల్ ధరల వరుస పెంపులను తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలను కారణంగా చూపుతూ చమురు సంస్థలు తరచూ ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే లీటరుకు రూ.3 వరకు పెంచిన చమురు సంస్థలు, కొద్ది రోజుల వ్యవధిలోనే మరోసారి ధరలు పెంచడం ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపినట్లేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజా పెంపుతో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.111 దాటిందని, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యయాల కారణంగా ధరలు ఇంకా ఎక్కువగా ఉండే పరిస్థితి నెలకొందన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గిన సందర్భాల్లో వినియోగదారులకు ఎలాంటి ఉపశమనం ఇవ్వని చమురు సంస్థలు, ధరలు పెరిగిన వెంటనే ప్రజలపై భారం మోపడం అన్యాయమని కప్పాటి పాండురంగా రెడ్డి విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఛార్జీలు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని పెట్రో ఉత్పత్తులపై విధిస్తున్న ఎక్సైజ్ సుంకాలు, వ్యాట్ తగ్గించి ప్రజలకు



ఊరట కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చమురు సంస్థలు లాభాల కోసమే వరుసగా ధరలు పెంచుతున్నాయని, ఈ నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పాస్టర్ అభినయ్ దర్శన్ పై దాడి ఓ డ్రామా అని తేల్చిన పోలీసులు


పాస్టర్ అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. అతనిపై దాడి జరగలేదని, అదంతా ప్రణాళిక ప్రకారం ఆడిన పెద్ద నాటకంగా పోలీసులు తేల్చారు. సింపతీ కోసం, ఇతర వ్యక్తిగత కారణాలతో అతను ఈ హైడ్రామాకు తెరలేపినట్లు పోలీసులు గుర్తించారు. అల్లూరి



సీతారామరాజు జిల్లా చింతపల్లిలో అభినయ్ దర్శన్‌పై హత్యాయత్నం జరిగినట్లు కేసు నమోదైంది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా, విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ఇటీవల చింతపల్లి పరిసర ప్రాంతాల్లో తన కారుపై గుర్తుతెలియని దుండగులు దాడి చేశారని, తృటిలో తాను ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని అభినయ్ దర్శన్ చేసిన ప్రచారం అంతా నాటకమేనని పోలీసులు తేల్చారు. తనను చంపేందుకు ప్రయత్నించారని అతను నమ్మించే ప్రయత్నం చేశాడు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది.అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ క్షేత్రస్థాయిలో లోతుగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో అసలు అభినయ్ దర్శన్‌పై దాడి జరగలేదని తేలింది. ఈ నాటకంలో అతడికి మరో ఆరుగురు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. అభినయ్ దర్శన్‌కు సంబంధించిన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు సంబంధించిన ఆడియోలు, వీడియో చాట్‌లు, కీలకమైన వైద్యుల నివేదికను పోలీసులు పరిశీలించారు. ఇదంతా ఫేక్ అటాక్ అని తేల్చారు. దాడి జరిగిందంటూ హైడ్రామా సృష్టించిన అభినయ్ దర్శన్, ఇతరులపై పోలీసులు చర్యలు తీసుకోనున్నారు.

## దేశంలో తొలి భారీ క్యాప్టాగన్ డ్రగ్ పట్టివేత అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:-
దేశంలో తొలిసారిగా భారీ స్థాయిలో క్యాప్టాగన్ అనే నిషేధిత మత్తు పదార్థాన్ని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్ సి బి) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, “ఆపరేషన్ రేజ్‌పిల్” ద్వారా సుమారు రూ.182 కోట్ల విలువైన డ్రగ్స్‌ను పట్టుకున్నామని తెలిపారు. క్యాప్టాగన్ ఒక శక్తివంతమైన సింథటిక్ మత్తు పదార్థంగా గుర్తించబడింది. అంతర్జాతీయ స్థాయిలో కొన్ని ఉగ్రవాద మరియు అక్రమ ముఠాలు దీన్ని దుర్వినియోగం చేసిన సందర్భాలు ఉన్నాయని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. ఈ డ్రగ్ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో యువతను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా, స్నేహాలు, మత్తు పదార్థాల ద్వారా ప్రభావితం చేసే ప్రయత్నాలు పెరుగుతున్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఏ మతం లేదా వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేయకుండా, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండటం అవసరమని సామాజిక విశ్లేషకులు పేర్కొంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితుల పరిచయాలు, ప్రవర్తనలో వచ్చే ఆకస్మిక మార్పులు, అనుమానాస్పద అలవాట్లపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



## ఇబ్రహీంపట్నం పీపీసీ కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:- ఇబ్రహీంపట్నం మండలంలోని రాయపోల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్యాడీ పర్చేజ్ సెంటర్‌ను మంగళవారం అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి సందర్శించారు. కేంద్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, అక్కడికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాల గురించి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన వరి నాణ్యత, తేమ శాతం, తరిపోలు నిర్వహణ వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును తనిఖీ చేసి, ధాన్యం కొలతలు తరిపోలు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.అలాగే ఎఫ్ఏసీ వరిని పూర్తిస్థాయిలో శుభ్రపరిచి మాత్రమే కొనుగోలు చేయాలని పీపీసీ ఇన్‌చార్జ్‌కు ఆదేశించారు. ధాన్యం నిల్వ మరియు తరలింపులో ఆలస్యం జరగకుండా అవసరమైన రవాణా వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వరిని వెంటనే మిల్లులకు తరలించేలా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన మద్దతు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. రైతులు ఎలాంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. అధికారులు రైతులకు అవసరమైన సహాయం అందిస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగించాలని ఆదేశించారు.

## బీటెక్ విద్యార్థినిపై హత్యాచారం కేసు నిందితుడు అరెస్ట్ – డీసీపీ నారాయణరెడ్డి




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:- ఇబ్రహీంపట్నం పరిధిలో బీటెక్ విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనకు సంబంధించి పోలీసులు కీలక వివరాలను వెల్లడించారు. ఈ కేసుపై మీడియా సమావేశం నిర్వహించిన డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మే 15న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, నిందితుడు ఉదయ్ బాధితురాలితో పరిచయాన్ని ఉపయోగించుకొని టీ తాగుదామని చెప్పి కారులో తీసుకెళ్లినట్లు వెల్లడించారు. తరువాత ఆమెకు మద్యం తాగించి, ఇబ్రహీంపట్నం సమీపంలోని ఓ గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారని డీసీపీ తెలిపారు. ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు వివరించారు.ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి యువతులకు ముఖ్య సూచనలు చేశారు. పరిచయం ఉన్న వ్యక్తులపైనా పూర్తిగా నమ్మకం ఉంచకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో ఏసిపి కే పి వి రాజు, ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి ఉన్నారు.

## ముదిరాజ్ లేకుండా తెలంగాణ సీఎం ఎవరు కాలేరు: ఐపి గుప్తా

### నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ




హైదరాబాద్, మే 19: ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ అధినేత ఇంద్రజిత్తు ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ ఇన్చార్జ్ డీకే మౌరి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇండియన్ ఇంక్లూజివ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా మర్రి ప్రభాకర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చింతల నీలకంఠం ముదిరాజ్, హనుమంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ , అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినటువంటి ప్రతినిధి కోటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ , పిట్టల మోహన రాజ్ ముదిరాజ్ బాలస్వామి ముదిరాజ్ కామరపు రాజేందర్ సతీష్ ముదిరాజ్ శ్రీనివాస్ ముదిరాజ్ కర్ణాటక ఐఐపి పార్టీ ఇంచార్జ్ అంబరీష్ ఉప్పల్ శ్రీనివాస్ ముదిరాజ్ జర్నలిస్టు వీరితోపాటు, ఐ ఐ పి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన...కలెక్టర్




హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )

మద్దిరాల మండల కేంద్రంలో మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తనిఖీ చేశారు అనంతరం అయన మాట్లాడుతు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్ నిర్వాహకులు చూడాలని స్థానిక కలెక్టర్ చెప్పడం జరిగినది సకాలంలో లారీలను తెప్పించుకొని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానిక తహసిల్దార్ కు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తబిత, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, సెర్ప్ సిసి సుధాకర్, సెంటర్ నిర్వాహకులు రాధిక, సభ్యులు మంజుల,అనిత తదితరులు పాలుగోన్నారు

# పదవులు సేవ కోసం..

### కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలి.. నూతన కాంగ్రెస్ అధ్యక్షులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టిన నూతన నియామకాలు పార్టీకి మరింత ఊపునిస్తాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. పార్టీ పదవులు అనేవి అధికార ప్రదర్శన కోసం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకుని సేవ చేసే బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇటీవల పీసీసీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాలు, జీహెచ్ఎంసీ డివిజన్లకు నూతన అధ్యక్షులను నియమించిన విషయం తెలిసిందే. ఇబ్రహీంపట్నం మండలానికి రావనమోని లింగం, పట్టణ అధ్యక్షుడిగా గౌస్ పాషా, యాచారం మండలానికి మోతె శ్రీశైలం, మంచాల మండలానికి ఎద్మ నరేందర్ రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్‌కు బింగి దేవదాస్ గౌడ్‌ను నియమించారు. అలాగే ఆదిబట్ల, కొంగర, తుర్కయంజాల్, తొర్రూర్, పెద్ద అంబర్‌పేట్, కుంట్లూర్ డివిజన్లకు కూడా కొత్త అధ్యక్షులను బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సన్మానిస్తూ తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక నిధులను తీసుకువచ్చి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్లు, విద్యా మరియు వైద్య రంగాల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. త్వరలో అమలులోకి రానున్న కుటుంబ బీమా పథకం కూడా పేదలకు మరింత భరోసానివ్వనుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భవిష్యత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరింత భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ప్రతి నాయకుడు మరియు కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా కష్టపడాలని పిలుపునిచ్చారు. ప్రజా అభివృద్ధిని చూసి కొందరు చేస్తున్న విమర్శలకు కార్యకర్తలు సమర్థంగా సమాధానం ఇవ్వాలని సూచించారు.

## యువత భవిష్యత్తుకు నైపుణ్యాలే బాట రంగారెడ్డిలో కెరీర్ అవగాహన కార్యక్రమం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:- తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా యువత సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే 18 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న "యూత్ అండ్ స్పోర్ట్స్" థీమ్ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం "కెరీర్ & స్కిల్ డెవలప్‌మెంట్ డే, ఎంపవర్ స్కిల్స్, ఎంపవర్ ఫ్యూచర్" కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా యువజన సేవలు మరియు క్రీడల అధికారి స్వర్ణలతతో పాటు వివిధ శాఖల అధికారులు, కోచ్‌లు, సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యకు సంబంధించిన అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలపై వర్చువల్ ప్రెజెంటేషన్లు నిర్వహించి విద్యార్థులకు వివరణ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా అవకాశాలను యువత వినియోగించుకుని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు. నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మాత్రమే కాకుండా మంచి ఉద్యోగ అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. యువత లక్ష్యంతో ముందుకు సాగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## మే 22 జిల్లాస్థాయి ప్రజాపాలన సభలను విజయవంతం చేయాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లాస్థాయి సభలను సమర్థవంతంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం నిర్వహించిన జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి సభల ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో తగిన వేదికను ఎంపిక చేసి ఉదయం 10 గంటలకు సభను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాస్థాయి కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని పేర్కొంటూ, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తుగా సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న పథకాల అమలుపై చర్చలు నిర్వహించాలని, కార్యక్రమానికి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, యువత, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సభకు వచ్చే మహిళలు, వృద్ధులకు ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు వివరాలు చూపించేందుకు స్క్రీన్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, డీఆర్ఓ శారద, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, సీపీఓ సౌమ్య, డీపీఓ సురేశ్ మోహన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం కీలకం : ఆదిభట్లలో సమీక్ష సమావేశం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 19:- ఆదిభట్ల సర్కిల్-15 కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమానికి సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ప్రత్యేక సవరణ మరియు మ్యాపింగ్ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగిన వ్యక్తులు, మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను గుర్తించి ఎన్నికల నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా చూసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా సవరణలు పూర్తి చేయడంలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ శ్రీనివాస్, సర్కిల్‌కు చెందిన అధికారులు, సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER తెలుగు దిన పత్రిక hyderabadestate.co.in
20 బుధవారం మే 2026

## రైతు గాజుల వెంకటేశ్వర్లు కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించాలి.

# ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే రైతు మృతి

### -- రైతు సంఘాల నాయకుల డిమాండ్



హైద్రాబాద్ ఎస్టేట్ వరంగల్ ప్రతినిధి ప్రకాష్ :

ఈనెల 17వ తేదీన నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామం కు చెందిన గాజుల వెంకటేశ్వర్లు అను రైతు ఐకెపి సెంటర్లో గుండెపోటుతో మమరణించారు. ఇతని కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించాలని అఖిలభారత రైతు కూలి సంఘం మరియు తెలంగాణ రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సంఘ నాయకులు అలంకాని పేట గ్రామంలోని వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు తనకున్న నాలుగు ఎకరాలు ఉండగా మూడు ఎకరాలు ఎకరాల్లో వరి ధాన్యమును పండించారు. ఐకెపి సెంటర్కు వరి ధాన్యాన్ని తరలించి 15 రోజులు అయినప్పటికీ కొనుగోలు కాకపోవడంతో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పరిధాన్యం కుప్పల వద్దనే ఉండేవాడని అకాల వర్షాలకు వరి ధాన్యం తడుస్తదని దిగులు చెందేవాడని అదే మనోవేదనతో 17వ తేదీ ఉదయం సెంటర్ లోనే కుప్ప కూలాడని వారు తెలియజేశారు. వేసవికాలం తీవ్రత దృష్ట్యా నెలరోజుల ముందుగానే రైతులు పండించిన వరి ధాన్యము సెంటర్ కు తీసుకువచ్చారని కొనుగోలు చేయాలని రైతులు మొత్తుకుంటే ఐకెపి సొసైటీ వారు జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించినందు వల్లే ఈ రైతు చనిపోయాడని రైతు సంఘం నాయకులు ధ్వజమెత్తారు . రైతులకు సకాలంలో గన్ని సంచులు ఇవ్వకపోవడం వల్ల రైతులే తెచ్చుకుంటున్నారని అయినప్పటికీ లారీలు సరైన సమయానికి రాక కాంటాలు సక్రమంగా జరుగక కాంటా వేసే సమయంలో జరిగే అవినీతి లంచాలతో రైతులు భరించలేక దిక్కుతోచని స్థితిలో తమ ధాన్యం వరికుప్పల మీదే తుది శ్వాస విడుస్తున్నారని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు సెంటర్లో జరిగే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను వారు కోరారు.

రైతు బీమా గత టిఆర్ఎస్ ప్రభుత్వం 59 సంవత్సరాల వరకే వర్తించేటట్లుగా జీవో చేసిందని రాజకీయ నాయకులకు ఎన్నికల్లో పోటీ చేయడానికి మంత్రి పదవులు పొందడానికి మాత్రం వయసు పరిమితి లేదని వారు ఎద్దేవా చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా పథకం అమలుకు వయసు పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారువెంకటేశ్వర్లు భార్య నాగలక్ష్మి కుమారులు వేణు వినయ్ మరియు వారి కుటుంబ సభ్యులను కలిసిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, గాజుల వెంకటయ్య ఊరటి హంసల్ రెడ్డి గట్టి కృష్ణ మొగిలి తదితరులు ఉన్నారు.

## ఉద్యమ బిడ్డ కవితమ్మ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ లో బేగరి రాజు 100 మందితో చేరిక





హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 19:)లి తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు శివకుమార్, ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ చెందిన నాయకులు 100 మంది టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అమ్మ టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ,బేగరి రాజు కాంగ్రెస్ పార్టీ ,యండి అన్వార్ ఖాన్. కాంగ్రెస్ పార్టీ ,మేకగూడెం బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ,షేక్ మహమ్మద్ నూర్ భాయ్ కాంగ్రెస్ పార్టీ చాకలి విక్రమ్ బీజేపీ ,బొక్క సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ , బొక్క రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ, కావలి శ్రీనివాస్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ, చాకలి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎండి ఇనుస్ కాంగ్రెస్ పార్టీ, మాలని రాజు కాంగ్రెస్ పార్టీ, గాండ్ల సంతోష్ బిఆర్ఎస్ పార్టీ , కుమ్మరి జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ , బోడ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ , మంగలి శివ, ఎండి వినాయక్ ,ఎండి అలీ ,ఎండి ఏయ్యా,శ్రీకాంత్ తదితరులుపాల్గొన్నారు,చాకలి విక్రమ్ బీజేపీ ,బొక్క సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ , బొక్క రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ , కావలి శ్రీనివాస్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ, చాకలి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎండి ఇనుస్ కాంగ్రెస్ పార్టీ, మాలని రాజు కాంగ్రెస్ పార్టీ , గాండ్ల సంతోష్ బిఆర్ఎస్ పార్టీ, కుమ్మరి జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ , బోడ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ , మంగలి శివ,, ఎండి వినాయక్,ఎండి అలీ,ఎండి ఏయ్యా ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మేస్త్రీలకు హఠావో.. సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు బచావో

### రేట్లు పెంచాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్

### మే రెండో వారంలో నిరవధిక సమ్మెకు పిలుపు

### 10 ఫీట్ల ఎత్తు జాక్ సెంట్రింగ్‌కు ఎస్.ఎఫ్.టి కి రూ.51 అమలు చేయాలి

### ప్రతి అంతస్తుకు 10 శాతం లిఫ్టింగ్ ఛార్జీలు ఇవ్వాలి

### బిల్డర్లు, గృహనిర్మాణదారులు సెంట్రింగ్ కాంట్రాక్టర్లతో నేరుగా ఒప్పందాలు చేసుకోవాలి




హైదరాబాద్ ఎస్టేట్ నాచారం

తాపీ మేస్త్రీల మధ్యవర్తిత్వాన్ని తొలగించాలి

సెంట్రింగ్ కాంట్రాక్టర్లను ఆర్థికంగా దెబ్బతీస్తున్న మధ్యవర్తుల వ్యవస్థను రద్దు చేసి, సెంట్రింగ్ పనులకు తగిన రేట్లు అమలు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. "తాపీ మేస్త్రీలకు హఠావోడ సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు బచావో" అనే నినాదంతో అసోసియేషన్ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.సంఘ నాయకులు రత్లవత్ రాములు నాయక్, సంఘముల శ్రీనివాస్ కుర్మ (వైస్ ప్రెసిడెంట్), వి. సంతోష్ నాయక్, దేవేందర్, శేఖర్, రమేష్, మధు, లక్ష్మణ్ ఠాగూర్ తదితరులు మాట్లాడుతూ 2016లో సెంట్రింగ్ పనులకు ఎస్.ఎఫ్.టి కి రూ.40గా నిర్ణయించామని, ప్రతి సంవత్సరం ఒక రూపాయి చొప్పున పెంచాలని తీర్మానించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రేట్లు కూడా తీవ్రంగా పడిపోయి కాంట్రాక్టర్లు నష్టాల్లో కూరుకుపోయారని పేర్కొన్నారు.మొలలు, చెక్కలు, వాల్ ప్లేట్లు, ట్రాన్స్‌పోర్ట్, లోడింగ్-అన్‌లోడింగ్ ఖర్చులు, కార్మికుల కూలీలు భారీగా పెరిగినా సెంట్రింగ్ రేట్లు పెరగకపోవడం అన్యాయమని ఆరోపించారు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి వర్కర్లకు అడ్వాన్స్‌లు ఇచ్చి పని చేస్తున్న కాంట్రాక్టర్లు కుటుంబాలను పోషించుకోవడమే కష్టంగా మారిందన్నారు.తాపీ మేస్త్రీలు సెంట్రింగ్ పనులను తమ రేట్లలో కలుపుకొని మాట్లాడటం వల్లే సెంట్రింగ్ కాంట్రాక్టర్ల రేట్లు దిగజారుతున్నాయని సంఘం ఆరోపించింది. ఎలక్ట్రిషియన్, ప్లంబర్, కార్పెంటర్‌లతో బిల్డర్లు నేరుగా ఒప్పందాలు చేసుకున్నట్లే సెంట్రింగ్ కాంట్రాక్టర్లతో కూడా డైరెక్ట్‌గా మాట్లాడాలని కోరారు. సెంట్రింగ్ పనులు పెట్టుబడితో కూడుకున్నవని, నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరమవుతారని, మేస్త్రీలు మధ్యవర్తులుగా వ్యవహరించడం వల్ల బిల్డర్లు మరియు కాంట్రాక్టర్లిద్దరికీ నష్టం జరుగుతోందని తెలిపారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్లు నేరుగా బిల్డర్లు, గృహనిర్మాణదారులతో ఒప్పందాలు చేసుకుంటే రేట్లు తగ్గకుండా ఉండటంతో పాటు మెటీరియల్ భద్రత, లిఫ్టింగ్ ఛార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ అంశాల్లో స్పష్టత ఉంటుందని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి భవన నిర్మాణాలు చేస్తున్నామని, ప్రస్తుతం చాలామంది సెంట్రింగ్ కాంట్రాక్టర్లు తమ మెటీరియల్‌ను స్క్రాప్‌కు అమ్ముకొని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లుగా మారిపోతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై 'మల్కాజ్‌గిరి' పోలీసుల ఉక్కుపాదం..!

### -ఒక్కరోజే 1,340 కేసులు నమోదు.. రూ.13.39 లక్షల జరిమానా విధింపు

### - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - పోలీస్ కమిషనర్ బి. సుమతి హెచ్చరిక







హైదరాబాద్ ఎస్టేట్ ఎల్బీనగర్ (మల్కాజ్‌గిరి) మే 19 :

వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడే బేఖాతరు డ్రైవర్లపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. రహదారి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా కమిషనరేట్ వ్యాప్తంగా మంగళవారం ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపట్టారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ జోన్-I, జోన్-II పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ తనిఖీలు ముమ్మరంగా సాగాయి. డిసిపి (ట్రాఫిక్I), డిసిపి (ట్రాఫిక్II)ల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ నిఘా చర్యల్లో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా ప్రధాన కూడళ్లు, కారిడార్లు, సిగ్నల్ పాయింట్లు, రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను మోహరించి నిబంధనలు ఉల్లంఘించిన వారిని పట్టుకున్నారు.

### మొదటిరోజే భారీగా జరిమానాలు

ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడిపిన వారిపై మొత్తం 1,340 కేసులు నమోదు చేశారు నిందితులకు రూ. 13,39,000/- (పదమూడు లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయలు) జరిమానా విధించినట్లు అధికారులు వెల్లడించారు. డ్రైవింగ్ చేస్తూ మొబైల్‌లో మాట్లాడటం, మెసేజ్‌లు పంపడం (టెక్స్టింగ్), ఇంటర్నెట్ బ్రౌజింగ్, వీడియో రికార్డింగ్ చేయడం, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఆపరేట్ చేయడం లాంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకున్నారు.ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని,సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్ల డ్రైవర్ల ఏకాగ్రత దెబ్బతింటుందని, సడన్ బ్రేక్ వేయాల్సిన సమయంలో స్పందించే వేగం (రియాక్షన్ టైమ్) తగ్గిపోతుందని ట్రాఫిక్ పోలీసులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల డ్రైవర్ల ప్రాణాలకే కాకుండా, తోటి వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.ఒక ఫోన్ కాల్ కాసేపు వేచి ఉంటామన్నారు. తనిఖీలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయన్నారు. వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు ఉపయోగించవద్దని, అత్యవసరమైతే వాహనాన్ని పక్కకు సురక్షితమైన ప్రదేశంలో ఆపి మాట్లాడాలని ఫోన్ వినియోగదారులకు పోలీసులు సూచించారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, పదే పదే నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని పి.ఆర్.ఓ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# సుందరయ్య ఆశయాలతో పేదల హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తాం

### : సిపిఎం నేతలు




హైదరాబాద్ ఎస్టేట్ స్టేట్ ప్రతినిధి మే 19:-

స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు ఉద్యమ ప్రేరణదాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఎం ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతుబజార్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.చంద్రమోహన్, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, అధ్యక్షత వహించిన ఏ.రాధమ్మతో కలిసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎం.చంద్రమోహన్, సుందరయ్య జీవితమంతా పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతికే అంకితమైందని పేర్కొన్నారు. భూమి, భోజనం, బట్ట, నివాసం వంటి మౌలిక హక్కుల కోసం ఆయన పార్లమెంట్‌లోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ నిరంతరం పోరాడారని తెలిపారు. వ్యక్తిగత జీవితాన్నికూడా ప్రజాసేవకే అంకితం చేసిన మహానేతగా ఆయన నిలిచారని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ తనకు వచ్చిన భూములను పేదలకు పంచిపెట్టడం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు.సిపిఎం ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ, "దున్నేవాడికే భూమి" అనే నినాదంతో రైతులు, కూలీలు, పేదల కోసం సుందరయ్య ఎన్నో పోరాటాలు నడిపారని గుర్తుచేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు, ఇళ్ల స్థలం కల్పించాలనే లక్ష్యంతో ఆయన ప్రజా సమస్యలను శాసనసభలలోనూ, ప్రజా వేదికలలోనూ గళమెత్తారని తెలిపారు. రాజకీయాల్లో నైతిక విలువలు క్షీణిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుందరయ్య జీవితం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఇంటి పన్నులు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే యుద్ధ పరిస్థితులను నిలిపివేయాలని, ఇరాన్‌పై జరుగుతున్న దాడులను ఆపాలని కోరారు. పేదల ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులను తొలగించడం అన్యాయమన్నారు. హైవే రహదారుల వెంట ఉన్న వైన్స్ షాపులను తొలగించాలని కూడా డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు వెంటనే కేటాయించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, కాశమ్మ, అర్జున్, మల్లేష్, ఝాన్సీ, శాంతిభాయ్, అంజి నాయక్, మల్లయ్య, నిర్మలమ్మ, కుమారి, ఖుద్దుద్దీన్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.


RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
20 బుధవారం మే 2026

## ఇళయరాజాకు 'కరుప్పు' టీమ్ క్షమాపణ



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, అగ్ర నటి త్రిష జంటగా నటించిన తాజా చిత్రం 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు'). టాలెంటెడ్ డైరెక్టర్ ఆర్ జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో భారీ కలెక్షన్లతో, హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. హీరో సూర్య కెరీర్‌లో ఇదొక పవర్‌ఫుల్ కమ్ బ్యాక్ హిట్‌గా నిలిచింది. అయితే, ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తున్నప్పటికీ.. మరోవైపు ఈ చిత్రంలోని కొన్ని డైలాగులు ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీశాయి. ఈ చిత్రంలో భారతీయ సంగీత ప్రపంచంలోనే లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్‌గా పేరొందిన ఇళయరాజాను ఉద్దేశిస్తూ కొన్ని డైలాగ్స్ ఉన్నాయి. ఆ డైలాగులు ఆయన స్థాయిని, గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు, ఆయన అభిమానులు చిత్ర బృందంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. వివాదం ముదురుతుండటంతో 'కరుప్పు' మూవీ టీమ్ స్పందించింది. ఇళయరాజాకు క్షమాపణలు చెబుతూ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇళయరాజాపై తమకు ఎంతో గౌరవం ఉందని, భారతీయ సినీ రంగానికి ఆయన చేసిన సేవలు... ఎందరో నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఎన్నో తరాలుగా స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయని చిత్ర బృందం పేర్కొంది. సినిమాలో ఆయనను ఉద్దేశిస్తూ ఉన్న ఒక డైలాగ్ వల్ల ఆయన బాధ పడ్డారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల తాము ఇళయరాజాను మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నామని తెలిపారు. ఆయనను అగౌరవపరచడం తమ ఉద్దేశం ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. వివాదానికి కారణమైన ఆ నిర్దిష్ట సీన్లను, డైలాగులను సినిమాలోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. థియేటర్లలో ఈ రోజు నుంచే ఆ మార్పులు అమలులోకి వస్తాయని వెల్లడించారు. చలనచిత్ర పరిశ్రమలో అందరి గౌరవమే తమకు ప్రధానమని.. కాబట్టి, దయచేసి ఈ విషయాన్ని ఇంతటితో ముగించాలని కోరారు. దీనిని మరింత కాంట్రవర్సీగా మార్చి సోషల్ మీడియాలో ఎలాంటి తప్పుడు వార్తలను, ఊహాగానాలను సృష్టించవద్దని వారు వేడుకున్నారు.

## పాన్ ఇండియా పిచ్చిలో లేకుండా బుచ్చిబాబు క్లారిటీ




ప్రస్తుతం పాన్ ఇండియా ట్రెండ్ ఏ స్థాయిలో నడుస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నార్త్ మార్కెట్ పై కన్నేస్తున్నారు. అయితే, ఈ రేసులో అందరిలా ఆలోచించకుండా తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు దర్శకుడు బుచ్చిబాబు సన. రామ్ చరణ్ తో త్వరలో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది' గురించి, హిందీ మార్కెట్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. హిందీలో ఓపెనింగ్స్ పై మీ అంచనా ఏంటి అని అడుగగా తనకు హిందీ మాట్లాడటమే రాదని, అలాంటప్పుడు తానేం ఆలోచిస్తానని ఆయన చాలా ప్రాక్టికల్ గా చెప్పారు. బుచ్చిబాబు కేవలం హిందీ మార్కెట్ కోసమని ప్రత్యేకంగా కథలు రాసే ఆలోచనలో లేరని అర్థమవుతుంది. పాన్ ఇండియా హిట్ కొట్టాలనే ఒత్తిడితో సినిమాలు తీయడం కంటే, మన నేటివిటీకి తగ్గ కథలను బలంగా తెరకెక్కించడమే నమ్ముతున్నట్లు చెప్పకనే చెప్పారు. బడ్జెట్ అనేది ఎప్పుడూ కంట్రోల్ లోనే ఉంటుందని, కథ డిమాండ్ చేసిన మేరకే ఖర్చు పెడతామని చెప్పారు. ఒక ప్రాంతీయ కథను ఎంత నిజాయితీగా చెప్తే, అది అన్ని భాషల ప్రేక్షకులకు అంత బాగా కనెక్ట్ అవుతుందని బుచ్చిబాబు ఒక క్లారిటీతో ఉన్నట్లు అర్థమవుతుంది. నిజానికి ఇటీవల కాలంలో బాలీవుడ్ లో క్లిక్ అయిన సౌత్ సినిమాలు గమనిస్తే ఈ విషయం క్లియర్ గా అర్థమవుతుంది. 'కాంతార', 'కార్తికేయ 2' వంటి చిత్రాలు పక్కా లోకల్ ఫ్లేవర్, దైవత్వంతో కూడిన కాన్సెప్ట్ తోనే నార్త్ లో భారీ వసూళ్లు సాధించాయి. హిందీ ప్రేక్షకులను మెప్పించడానికి అక్కడ వాతావరణాన్ని అనుకరించాల్సిన అవసరం లేదు. మన సంస్కృతి, కంటెంట్ లో ఒరిజినాలిటీ ఉన్నప్పుడు ఆటోమేటిక్ గా ఇతర భాషల జనాలు కూడా బ్రహ్మరథం పడతారు. బుచ్చిబాబు కూడా ఇదే సూత్రాన్ని పాటిస్తున్నట్లు తెలుస్తోంది. 'ఉప్పెన' లాంటి పక్కా లోకల్ ఎమోషనల్ హిట్ తర్వాత బుచ్చిబాబు చేస్తున్న 'పెద్ది' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు కూడా ఒక పక్కా బడ్జెట్ ప్లాన్ తోనే ముందుకు వెళ్తున్నట్లు చిత్ర యూనిట్ చెప్తోంది. నార్త్ మార్కెట్ కోసం ప్రత్యేకంగా హిందీ ఫ్లేవర్ యాడ్ చేయకుండా, మన మట్టి కథనే నమ్ముకుని ఈ ప్రాజెక్ట్ ని తెరకెక్కిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇమేజ్ కి ఈ లోకల్ నేటివిటీ తోడైతే వచ్చే కిక్కే వేరుగా ఉంటుంది. ఇక బుచ్చిబాబు కామెంట్స్ పాన్ ఇండియా పిచ్చిలో ఉన్న చాలా మందికి ఒక మెసేజ్ అని చెప్పవచ్చు. భాష రానప్పుడు ఆడియన్స్ పల్స్ పట్టుకోవడం కష్టమని ఒప్పుకోవడం ఆయన హుందాతనాన్ని చూపిస్తోంది. మన లోకల్ కంటెంట్ ని నమ్ముకుంటే చాలు, సక్సెస్ అదే వస్తుందని ఆయన నమ్ముతున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రయోగం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. ఒకవేళ ఈ సినిమాకు మంచి టాక్ వస్తే, ఎలాంటి హంగులు లేకుండానే మిగతా భాషల్లో కూడా ఆటోమేటిక్ గా రీచ్ అయ్యే ఛాన్స్ ఉంది.

## సినిమా అనేది ఉద్యోగం కాదు.. ఒక లైఫ్ స్టైల్: రానా




టాలీవుడ్ నటుడు దగ్గుబాటి రానా ఒకవైపు వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ, మరోవైపు నిర్మాతగా కూడా క్రేజీ ప్రాజెక్ట్‌లను పట్టాలెక్కిస్తూ చిత్ర పరిశ్రమలో తన ప్రత్యేక ముద్రను చాటుకుంటున్నారు. ఇటీవల 'కాంత' అనే డిఫరెంట్ కంటెంట్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రానా, నటుడిగా మంచి మార్కులు కొట్టేసినా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి కమర్షియల్ సక్సెస్ అందుకోలేకపోయారు. మరోవైపు, చలనచిత్ర పరిశ్రమ పనితీరు, షూటింగ్స్ సమయంలో పడే కష్టం గురించి రానా చేసిన ఆసక్తికరమైన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. "సినిమా అనేది కేవలం ఉదయం వెళ్లి సాయంత్రం వచ్చే ఉద్యోగం లాంటిది కాదు, అది ఒక లైఫ్‌స్టైల్. ఆ జీవనశైలిలో మీరు కొనసాగాలా వద్దా అనేది పూర్తిగా మీ ఇష్టంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఇక్కడ ప్రతి సినిమా కూడా మేకర్స్ నుంచి, నటీనటుల నుంచి ఇంకేదో ఒక కొత్త విషయాన్ని ఆశిస్తూనే ఉంటుంది. కేవలం ఎనిమిది గంటలు డ్యూటీ చేస్తే ఒక అత్యుత్తమమైన సన్నివేశం వచ్చేస్తుందని అనుకోవడానికి ఇదేమీ వస్తువులను తయారుచేసే ఫ్యాక్టరీ కాదు" అని రానా స్పష్టం చేశారు. సినిమా మేకింగ్ వెనుక ఉండే అంకితభావాన్ని వివరిస్తూ.. "కొన్నిసార్లు మనం సెట్స్‌పై వరుసగా 15 గంటల పాటు ఎంతో కష్టపడి షూటింగ్ చేసినా కూడా, ఆశించిన స్థాయిలో ఒక్క మంచి సీన్ కూడా రాకపోవచ్చు. సినిమా అనేది పూర్తిగా మనం చేసే ప్రాజెక్ట్‌ను బట్టి, అందులోని సిచ్యుయేషన్లను బట్టి మారుతూ ఉంటుంది" అని రానా చెప్పుకొచ్చారు. కేవలం గంటల లెక్కన కాకుండా, క్రియేటివిటీ కోసం ఎంతటి శ్రమనైనా ఓర్చడమే సినిమా రంగం ప్రత్యేకత అని ఆయన విశ్లేషించారు.

## జాబిల్లిలా చీరకట్టులో మెస్మరైజ్ చేస్తున్న జాన్వీ కపూర్!



గ్లామర్ ప్రపంచంలో నెట్టుకు రావాలంటే అందాలు ఆరబోయాలనే కాలం మళ్ళీ వచ్చిందేమో అనిపిస్తోంది నేటితరం ముద్దుగుమ్మలను చూస్తుంటే.. ఒకవైపు ఫ్యాషన్ ఉట్టిపడేలా దుస్తులను ధరిస్తూనే.. ఆ దుస్తులతో కూడా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రోజుకొక ఫోటోషూట్ తో ప్రేక్షకులను అలరిస్తున్న ఈ భామలు.. అటు ఈ ఫాలోవర్స్ ద్వారానే సినిమా ఇండస్ట్రీలో కూడా అవకాశాలు అందుకుంటున్నారనటంలో సందేహం లేదు. ఇకపోతే ఫ్యాషన్ సెన్స్ కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన దివంగత నటీమణి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అంతకు మించిన నటన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంటున్న ఈ చిన్నది.. బాలీవుడ్ లో అత్యధిక పారితోషకం తీసుకుంటున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్ లో సినిమాలు చేస్తూ బిజీగా మారిన ఈమె.. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్గా ఉంటూ అందాలు ఆరబోస్తోంది. తాజాగా బ్లూ కలర్ ఉల్లిపొర లాంటి చీర కట్టుకున్న జాన్వీ కపూర్ షోల్డర్ లెస్ బ్లౌజ్ ధరించి అందాలు ఆరబోస్తూ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేసింది. ఇక ఈ మధ్యకాలంలో అంతర్జాతీయ వేదికలపై ఈ బ్యూటీలు చున్నీని హైలెట్ చేస్తూ తమ ఔట్ఫిట్ ని మరింత అట్రాక్టివ్ గా మారుస్తున్న విషయం తెలిసిందే..ఈ నేపథ్యంలోనే ఇటు జాన్వీ కపూర్ కూడా ఈ బ్లూ కలర్ చీర పైకి కాంబినేషన్ లో నెట్టెడ్ బ్లూ కలర్ చున్నీని మెడకు ధరించి మరింత హొయలు పోయింది. ఇదొక ట్రెండీ ఫోజు అన్నట్టుగా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. మొత్తానికైతే శారీ అవుట్ ఫిట్ లో కూడా ఫ్యాషన్ ప్రపంచంలో సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తున్న జాన్వీ కపూర్ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. జాన్వీ కపూర్ విషయానికి వస్తే ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోనీకపూర్, దివంగత నటీమణి శ్రీదేవి వారసురాలిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. బాలీవుడ్ లో సినిమాలు చేస్తూనే ఇటు టాలీవుడ్ లో ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్లో వచ్చిన దేవర సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది . మొదటి సినిమాతోనే పరవాలేదు అనిపించుకున్న ఈమె.. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న పెద్ది సినిమాలో అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటిస్తోంది. మే 18న ఈ సినిమా ట్రైలర్ ను చాలా గ్రాండ్ గా రిలీజ్ చేశారు . అందులో భాగంగానే ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచిన జాన్వీ కపూర్ ఆ ఫోటోలను ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మరొకసారి పంచుకుంది. మొత్తానికి అయితే జూన్ 4వ తేదీన పెద్ది సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ ముద్దుగుమ్మకు ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## ఇటలీలో సూపర్ స్టార్ సోయగాలు.. సమ్మర్ లో చిల్ అవుతూ!



సౌత్ లేడీ సూపర్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న నయనతార నిత్యం సినిమా షూటింగ్ లతో అటు కుటుంబ బాధ్యతలతో తలమునకలవుతున్న విషయం తెలిసిందే.అయితే వీటన్నింటికి కాస్త గ్యాప్ ఇస్తూ సమ్మర్ వెకేషన్ లో భాగంగా ఇటలీకి వెళ్ళింది ఈ ముద్దుగుమ్మ. ఫ్యామిలీతో కలిసి ఒక రిసార్ట్ కు వెళ్ళిన ఈమె అక్కడి అందాలను చూసి మంత్ర ముగ్ధురాలయింది. ఇక అందులో భాగంగానే అక్కడి సౌందర్యాలను అభిమానులతో పంచుకుంటూ తాను కూడా గ్లామర్ లుక్కులో కనిపించి అభిమానులను ఆకట్టుకుంది. అసలు విషయంలోకి వెళ్తే .. సమ్మర్ వెకేషన్ లో భాగంగా ఇటలీ వెళ్లిన నయనతార..బ్లాక్ పోల్కా డాట్ కలిగిన వైట్ ఆఫ్వైన్ ఏ - లైన్ మ్యాక్సీ డ్రెస్ ధరించి తన అందాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. జుట్టును ముడి వేసి లావెండర్ కలర్ పువ్వుల దగ్గర వాటి వాసనను ఆస్వాదిస్తూ చాలా క్యూట్ ఎక్స్ప్రెషన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది నయనతార. ఇక తాజాగా ఇటలీ వెళ్లిన ఈమె అక్కడ చిల్ అవుతూ షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇక నయనతార విషయానికొస్తే.. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా వరుస విజయాలను సొంతం చేసుకుంటూ మరింత బిజీగా మారిపోయింది. సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా హీరోయిన్గా అవకాశాలు అందుకుంటూ బిజీగా మారుతూ.. తన సినిమాలతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇకపోతే ఈ ఏడాది మెగాస్టార్ చిరంజీవి సరసన మన శంకర్ వరప్రసాద్ గారు సినిమాలో హీరోయిన్గా నటించి తన అద్భుతమైన పర్ఫామెన్స్ తో మరొకసారి అందరి దృష్టిని ఆకట్టుకుంది నయనతార ఇక ప్రస్తుతం గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ సినిమాలో నయనతార నటిస్తోంది. హీరో యష్ కి సోదరి పాత్ర పోషిస్తుంది ఈ ముద్దుగుమ్మ. పాన్ ఇండియా చిత్రంగా రాబోతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇక అలాగే వేణు ఉదయకుమార్ దర్శకత్వం వహించిన రాజకీయ థ్రిల్లర్ మూవీ పేట్రియాట్ లో కూడా నటించింది. ఇందులో మమ్ముట్టి, మోహన్ లాల్ ఇద్దరు ప్రధాన పాత్రలు పోషించారు.. ఇక ఈ చిత్రంతో పాటు 2020లో మంచి విజయం అందుకున్న భక్తి రస ఫాంటసీ కామెడీ మూవీ మూకుత్తి అమ్మన్ సినిమాకి సీక్వెల్ గా మూకుత్తి అమ్మన్ 2లో కూడా నటిస్తోంది. ఈ చిత్రానికి సుందర్ . సి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే యాక్షన్ డ్రామాగా వస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ రక్కయి చిత్రంలో కూడా నయనతార నటిస్తోంది. అలాగే ప్రియమైన విద్యార్థులారా అనే ఒక మలయాళ సిరీస్ లో నటిస్తోంది. నివిన్ పౌలీ హీరోగా నటిస్తున్నారు. అలాగే డ్యూడ్ ఫేమ్ విక్కీ దర్శకత్వం వహిస్తున్న ఫాంటసీ డ్రామా మన్నంగట్టి అనే చిత్రంలో కూడా నటిస్తోంది. ఇక దీంతో పాటు మరికొన్ని చిత్రాలలో ఈమె నటిస్తోంది.

## నా తమ్ముడిని నేనే ఏడిపిస్తా.. వేరే వాళ్లకి ఆ ఛాన్స్ లేదు: కయాదు లోహర్



తన తమ్ముడిపై ఉన్న ప్రేమను చాటుకుంటూ నటి కయాదు లోహర్ పెట్టిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తమ్ముడి పుట్టినరోజు సందర్భంగా ఆమె చేసిన ఎమోషనల్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. "హ్యాపీ బర్త్‌డే నా బేబీ బ్రదర్. నువ్వు ఎంత పెరిగినా నాకు ఎప్పటికీ చిన్న పిల్లాడివే. జీవితంలో ఏది కాకముందే నేను మొదటగా ఒక అక్కనయ్యాను" అని కయాదు తన పోస్టులో పేర్కొంది. "నీకు అక్కగా ఉండటం ఒక ఫుల్‌టైమ్ జాబ్ లాంటిది. నువ్వు వినకపోయినా నీకు సలహాలు ఇవ్వడం, అందరి నుంచి నిన్ను కాపాడటం, చివరకు నేనే కరెక్ట్ అని గుర్తుచేయడం నా పని. నేను నిన్ను ఏడిపించినా, నీతో గొడవపడినా అది అక్కగా నాకున్న ప్రత్యేక హక్కు. నా తమ్ముడిని నేను తప్ప ఇంకెవరూ ఇబ్బంది పెట్టడానికి వీల్లేదు" అని సరదాగా రాసుకొచ్చారు. చివరగా, "జీవితంలో నువ్వు ఎక్కడికి వెళ్లినా నీ వెనకాలే ఉండి నిన్ను కాపాడుతూ, నీకు అండగా నిలుస్తూ, నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను" అని తన ప్రేమను చాటుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, కయాదు లోహర్ ప్రస్తుతం జీవీ ప్రకాష్ హీరోగా నటిస్తున్న 'ఇమ్మోర్టల్' అనే హారర్ థ్రిల్లర్ చిత్రంలో నటిస్తోంది. మారియప్పన్ చిన్న దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయినట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉంది. రొమాంటిక్, కామెడీతో మొదలై, చివర్లో గబ్బిలం ముఖంతో ఉన్న ఓ భయంకరమైన రూపంతో హారర్ జోనర్‌లోకి వెళ్లడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రంలో టీఎం కార్తీక్, ఆదిత్య కతిర్, సునీత శ్రేష్ఠ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## తమిళ దర్శకుడు వేధించాడు.. నాపై కేసు పెట్టారు : లావణ్య త్రిపాఠి సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ నటి, కొణిదెల వారి కోడలు లావణ్య త్రిపాఠి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత 'సతీ లీలావతి' చిత్రంతో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలు వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో తాను కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె తెలిపారు. కెరీర్ ఆరంభంలో ఓ తమిళ దర్శకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడనీ దాంతో ఆ సినిమానే వదులుకున్నానని, దీనిపై చిత్రబృందం తన మీద కేసు పెట్టిందన్నారు. అంతటితో ఆగకుండా మీడియాలోనూ తప్పుడు కథనాలు రాయించారని, ఆ ఘటనతో మానసికంగా తాను కుంగిపోయానని తెలిపింది. అలాగే, బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'గీత గోవిందం' చిత్రంలో హీరోయిన్‌గా తొలి అవకాశం తనకే వచ్చిందని, అయితే ఆ సమయంలో వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని లావణ్య వెల్లడించారు. ఇక వరుణ్ తేజ్‌తో తన ప్రేమ, వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ, "ఒక సినిమా వేడుకలో వరుణ్ కళ్లను చూసి ప్రేమలో పడ్డాను. ఆయన చాలా సపోర్టివ్‌గా ఉంటారు. మా మధ్య గొడవ వస్తే తను వాదిస్తాడు, నేను మౌనంగా ఉండిపోతాను. వరుణ్ లాంటి భర్త దొరకడం, మెగా కుటుంబంలోకి రావడం నా అదృష్టం" అని లావణ్య త్రిపాఠి తెలిపారు.